సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
శుక్రవారం | 01 డిసెంబర్ 2023 | పేజీలు 8

# తిరుమలకు చేరుకున్న చంద్రబాబు

**- నేటి ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్న చంద్రబాబు, కుటుంబ సభ్యులు**



**తిరుపతి మేజర్ న్యూస్ బ్యూరో :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నాయకులు బనాయించిన అక్రమ కేసులో 52 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండి నెల రోజుల క్రితం విడుదలయ్యారు. అనంతరం మొదటిసారిగా తిరుమల శ్రీవారి దర్శనార్థం చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవారి దర్శనార్థం గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ చంద్రబాబు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడున్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభివాదం చేసి కారులో తిరుమలకు బయలుదేరారు. మార్గ మధ్యములో తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ నేతృత్వంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తిరుపతిలో చంద్రబాబుకు గుమ్మడి కాయలతో దిష్టి తీసి స్వాగతం పలికారు. ఒకపక్క జోరున వర్షం వస్తున్న లెక్కచేయకుండా ఆయన రాక కోసం తిరుపతిలో పార్టీ శ్రేణులు భారీగా చేరుకొని స్వాగతం పలికారు. చిత్తూరు ఉమ్మడి మిగతా 2 లో

# కష్టాల్లో కూలీలు... చట్టాల్లో కాగితాలు






- బండలను పిండి చేసిన బ్రతుకులకు భారం
- యంత్రాలు కారణంగాపస్తులతో కుటుంబాలు
- స్టోన్ క్రషర్ ల వైపే ప్రభుత్వాలు మొగ్గు
- ఆదుకోవాలని శ్రామిక వర్గాల వేడుకోలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రెక్కాడితే గాని డొక్కాడని నేటి పరిస్థితులు శ్రామికులు కుటుంబాలను పోషించుకో లేని స్థితిలో కొట్టుమిట్టాడు తున్నారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పుల ఊబి నుండి బయటపడడానికి కాయ కష్టం పడుతున్నారు. కులవృత్తుల వారితోపాటు తాము కూడా పనులు చేయడానికి పూనుకున్నారు. గ్రామాల్లోని పెద్దపెద్ద తెల్ల రాతిబండలను ఎంచుకున్నారు. వాటిని కాయ కష్టంతో బండలను చీల్చి ఇంటికి కావలసిన పునాదిరాళ్లు, మోల్డింగ్ గచ్చులు, వ్యవసాయ భూములకు చుట్టూ కంచె వేయడానికి కావలసిన రాతి కుసాలు ను తయారు చేసేవారు. ప్రతిరోజు తెల్లబండ ప్రదేశాలకు వెళ్లి పనులు చేసి కుటుంబాలను పోషించుకునేవారు. తెల్ల బండలపై హక్కులను అధికారులు మిగతా 2 లో

# పచ్చికాపలంలో దొంగలు హల్ చల్

## భయాందోళనలో పచ్చికాపలం వాసులు | రాత్రులందు గస్తీలు ఏర్పాటు చేయాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని పచ్చికాపలంలో దొంగలు వరుసగా దొంగతనాలకు పాల్పడుతూ హల్ చల్ చేయడంతో ప్రజలు భయభ్రాంతులకు లోను అవుతున్నారు. మూసిన తలుపులు మూసినట్టే ఉండగా గోడలు, పై కప్పులు తీసివేసి లోనికి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడిన సంఘటన సైతం మెండుగా ఉన్నాయి. రాత్రులందు పోలీసులు గస్తీలు తిరగకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పచ్చికాపలం కు సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలో ఇటీవల ఓ దుకాణంలోకి దుండగుడు ప్రవేశించి వస్తువులను తీసుకెళ్లిన సంఘటనపై వెదురుకుప్పం పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. చివరకు పోలీసులు దుండగుడని పట్టుకుని అతని నుండి చోరీకి గురైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాత్రి పచ్చికాపలం సమీపంలో వరుసగా నిలబెట్టిన 9 జెసిబి యంత్రాలలో బ్యాటరీలను దొంగిలించుకుని దుండగులు పారిపోయినట్లు స్థానికులు చెప్పారు. బుధవారం రాత్రి పచ్చికాపలం సెంటర్లో ఓ జ్యువలరీ దుకాణంలో దొంగతనానికి ప్రయత్నించి విఫల యత్నానికి గురైనట్లు స్థానికులు వివరించారు. తరచూ గ్రామాల్లో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నట్లు ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. రాత్రులందు గతంలో పచ్చికాపలం, దేవళంపేట, జక్కి దాన, బ్రాహ్మణపల్లి రహదారుల మార్గంగా పోలీసులు గస్తీలు తిరుగుతుండేవారు. దొంగతనాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక పోలీసులు ప్రధాన రహదారుల్లో రాత్రులందు గస్తీ ఏర్పాట్లు చేయాలని మండల వాసులు కోరుతున్నారు. పచ్చికాబలం సెంటర్లో పోలీసుల ఔట్ పోస్టింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వరుస దొంగతనాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం నిఘా ఏర్పాట్లను చేసి ప్రజలకు, వ్యాపారులకు రక్షణ కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు




# కుంట కాదండోయ్.... రోడ్డే



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మండలంలోని రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. తేలికపాటి వర్షాలకు సైతం రోడ్లు గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో చెరువు కుంటల్లాగా ఉంటున్నాయి. మండల కేంద్రమైన వెదురుకుప్పం రహదారి గుంతలు మయం కావడంతో వర్షపు తాకిడికి



నీరు నిల్వ ఉండడంతో రహదారిలో ప్రయాణించడానికి ప్రయాణికులు అవస్థలను ఎదుర్కొంటున్నారు. రహదారి మార్గంగా సచివాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, రెవెన్యూ కార్యాలయలుకు వెళ్లే ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఈ రహదారి మార్గాన తిరుపతి నుండి వయా దేవళం పేట మీదుగా చిత్తూరుకు రాకపోకలు జరుగుతున్నాయి. రహదారి మార్గాన వాహన సోధకులు పడరాన్ని పాట్లు పడుతున్నారు. రోడే కదా అనుకుని గుంతలో చిక్కుకుని అవస్థలకు గురవుతున్నట్లు వాహన శోధకులు తెలియజేస్తున్నారు. వెదురు కుప్పం నుండి దేవళంపేట వరకు ఉన్న రోడ్డు గుంతల మయమైపోయింది. రోడ్డును బాగు చేయించాలని పలువురు అధికారులను కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గుంతలు పడిన రహదారిని బాగు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

## కష్టాల్లో కూలీలు-చట్టాల్లో కాగితాలు

కల్పించకపోవడంతో పెద్దపెద్ద భూస్వాములు క్వారీలపై కన్నేశారు. దీంతో బండ పనిని నమ్ముకున్న కార్మికులకు చుకేదురైంది. క్వారీలపై పూర్తి హక్కులను బడానేతలు చే చిక్కించుకోవడంతో బండపై రాళ్లు కొట్టడానికి కూలీలను నిరాకరించారు. బండను నమ్ముకుని ఎన్నో కుటుంబాలు వాటిపై ఆధారపడి జీవనం సాగించేవారు క్వారీలపై అజమాయిషి పొందిన వారు స్టోన్ క్రషర్లను ఏర్పాటు చేయడంతో బండను నమ్ముకున్న కూలీలకు నిరాశే ఎదురైంది. బండ పై ఆధారపడి జీవనం సాగిస్తున్న కూలీలకు హక్కులు ఏర్పాటు చేయాలని చట్టాలు చెప్పినప్పటికీ అవి కాగితాలకి పరిమితమైపోయాయి. దీంతో దిక్కుతోచని స్థితిలో కూలీలు కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలోని దామర కుప్పం, వేపేరి, కురివి

## మొదటి పేజీ తరువాయి

కుప్పం, బ్రాహ్మణపల్లి, కనికాపురం, తెల్ల గుండ్లపల్లి సమీప ప్రాంతాల్లోని తెల్లబండ్లపై కూలీలు పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకునేవారు. రాను రాను పరిస్థితులు మారిపోవడంతో తెల్లబండలపై పూర్తి హక్కులను పెత్తందారుల చేతుల్లోకి వెళ్లిపోవడంతో కూలీలు కూలీలుగానే మిగిలిపోయారు. మచ్చుకు వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న కూలీలకు నామమాత్రపు కూలి మాత్రమే యాజమాన్యాలు చెల్లిస్తున్నాయి. కుటుంబంలోని భార్యాభర్తలు ఇరువురు పనిచేసిన తగిన కూలి లభించడం లేదు. ఆది నుండి కాయ కష్టం చేసి రాయి కొట్టే కార్మికులు ఆత్మాభిమానం చంపుకోలేక వేరే పనుల్లో ఈమడలేక దీన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. క్వారీ యజమానులు దగ్గర పనిచేస్తున్న కూలీలకు సరైన రక్షణ సైతం లభించడం లేదని పలువురు వాపోతున్నారు. బండలపై పనిచేస్తున్న సందర్భాల్లో కూలీలకు గాయాలయితే లక్షల ఖర్చు పెట్టుకుని వైద్యం చేయించుకునే స్తోమత లేక వారి కుటుంబాలు మరింత దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. గత కొన్ని ఏళ్లు నుండి వృత్తిని కొనసాగిస్తున్న ప్రభుత్వాల నుండి పనిముట్లు, ఇతర పథకాల లబ్ధి చేకూరడం లేదన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తూ ఉన్నాయి. జిల్లాలో ఉన్న తెల్ల క్వారీలపై అధికార యంత్రాంగం దృష్టి సారించి తెల్లబండలపై పనిచేస్తున్న కూలీలను గుర్తించి వారికి యాజమాన్యం హక్కులు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కులవృత్తులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా ప్రభుత్వాలు, అధికారులు అడుగులు వేయాలని మేధావి వర్గం భావిస్తోంది.

## ఆకట్టుకున్న "కళాజాత వీధినాటిక"

**- కస్టమర్స్ మీట్" కార్యక్రమం ద్వారా బ్యాంకు ఖాతాదారులకు అవగాహన**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ లావాదేవీలపై నాబార్డ్ వారి సౌజన్యంతో ది.చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద బ్యాంకు మేనేజర్ సంకీర్తన, సూపర్వైజర్ మౌనిక ఆధ్వర్యంలో వి. సత్యకృష్ణ కళాజాత బృందం వారిచే "కళాజాత వీధినాటిక" కార్యక్రమము బ్యాంక్ నగదు రహిత లావాదేవీలపై అనగా వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, గృహ రుణాలు, వ్యాపార రుణాల, డ్వాక్రా రుణాలు మరియు సహకార సమైక్య భారతి డిపాజిట్ స్కీమ్ లతో జీరో బ్యాలెన్స్ అకౌంట్స్, సైబర్ క్రైమ్, భీమా పథకాలు, మరియు.బ్యాంక్ వారు అందించే అన్ని విషయాల లావాదేవీలపై రైతులుకు, మహిళలకు, ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీధి నాటిక కళా ప్రదర్శనల ద్వారా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఖాతాదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి కస్టమర్ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డిసిసి బ్యాంక్ మేనేజర్ సంకీర్తన తెలిపారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోండి

**- తాసిల్దార్ బెన్ను రాజు**



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎస్ ఆర్ పురం మండల తాసిల్దార్ బెన్ను రాజు అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట శ్రీ విశ్వేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా తాసిల్దార్ బెన్ను రాజు మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో చదువు రాని వారు 18 సంవత్సరాల నిండి నా వారు ఓటు హక్కు నమోదు చేసుకోకుండా ఉంటే అలాంటి వారిని గుర్తించి ఓటు హక్కు పై వారికి అవగాహన కల్పించి వారికి ఓటు హక్కు నమోదు చేసే విధంగా విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో తెలియజేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ మురళి కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు స్వాగతం పలికిన కిరణ్ రాయల్, రాజారెడ్డిలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం గురువారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ నగర అధ్యక్షులు జగదీష్ రాజారెడ్డిలు శాలువతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. వీరితోపాటు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కూడా ఉన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ 8వ వార్షికోత్సవానికి పులివర్తి కుటుంబానికి ప్రత్యేక ఆహ్వానం

**- ముత్యాలమ్మ అమ్మవారి సేవలో పాల్గొని పూజలు నిర్వహించిన పులివర్తి సుధా రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం ఇతేపల్లి గ్రామం, నూలివెంకన్న కోటపల్లిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో అష్టమ (8వ) వార్షికోత్సవానికి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కుటుంబాన్ని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, టిడిపి కార్యకర్తలు ప్రత్యేక ఆహ్వానం పలికారు. అందరి ఆహ్వానం మేరకు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి వార్షికోత్సవంలో పాల్గొని ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా పులివర్తి సుధా రెడ్డికి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. టిడిపి కార్యకర్తలు, యువత తపాకాయలు కాలుస్తూ... శాలువాతో ఘనంగా సత్కరించారు. తరువాత గ్రామస్థులతో,పెద్దలలో కలసి ఆలయంలో కొద్దిసేపు కూర్చొని మాట్లాడారు. అనంతరం పులివర్తి సుధా రెడ్డికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర




**పాకాల, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పాకాల మండలం పాకాల మండలంలోని లబ్ధి పొందకుండా ఉండే వారికి లబ్ధి చేరాలని ఉద్దేశంతో కేంద్రం నుండి డిజిటల్ వ్యాన్ రావడంతో మండలం, లోని గోర్పాడు ఉప్పరపల్లి పంచాయితీలను పర్యవేక్షించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అయితే ఏమి, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, పీఎం కిసాన్ సమన్ యోజన కింద రైతులకు 6000 రూపాయలు, 100 రోజుల ఉపాధి హామీ పథకం, ఉచిత కరోనా వ్యాక్సిన్, వీధి దీపాలు అయితే ఏమి, సిసి రోడ్లు, ఆయుష్మాన్ భారత్, సుకన్య సమృద్ధి యోజన ఆడపిల్లలకు, గ్రామీణ సడక్ యోజన కింద రోడ్డు నిర్మాణం, ఆవాస్ యోజన ఇల్లు నిర్మాణం, బాలింతలకు పౌష్టికాహారం, రైతులకు ఎరువుల మీద సబ్సిడీ, జన్ ధన్ జీరో అకౌంట్ ఓపెనింగ్, ముద్ర లోను, ఈ శ్రమ్ కార్డులు (లేబర్ కార్డు), ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా కేంద్రం నుంచి వచ్చే పథకాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చెందాలనేదే నరేంద్ర మోడీ లక్ష్యం ఇందులో భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏ శ్రీధర్ బాబు, చిత్తూరు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఆర్ రాధాకృష్ణ, పాకాల మండల ఉపాధ్యక్షులు ఎన్ మహేంద్ర, పాకాల మండలం ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులు, సర్పంచ్, గోరపాడు, ఉప్పరపల్లి పంచాయితీ గ్రామానికి చెందిన ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భాష్యం మెగా క్విజ్ కాంటెస్ట్‌లో శ్రీకాళహస్తి విద్యార్థులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భాష్యం విద్యాసంస్థలు ఆధ్వర్యంలో మెగా క్విజ్ కాంటెస్ట్ తిరుపతి భాష్యం స్కూల్లో లో జరిగింది, ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ మార్గదర్శకత్వంలో జెడిఓ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వి ఐవిఏ ఎడ్యుకేషన్ మెగా క్విజ్ కాంటెస్ట్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో తిరుపతి ఒంగోలు జోన్ల మధ్య నిర్వహించగా తిరుపతి జోన్ ప్రథమ స్థానంలో గెలుపొందింది, అందులో మన శ్రీకాళహస్తి భాష్యం పాఠశాల నుండి 8మంది విద్యార్థులు ఆరిష్, పి. సంజయ్ కృష్ణ, జే జోషిత, ధీరజ్ సాయి, వేదాంత్ రెడ్డి, సి. నిహారిక, ముద్దా చెంచుకార్తికేయ రెడ్డి, ఎం చరణ్ తేజాలు పోటీల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి బ్రాంచ్ ప్రిన్సిపల్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి వివిధ రకాల పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహిస్తాం అని పేర్కొన్నారు గెలుపొందిన వారికి బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నిరోషా, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తపేటను, మండలంలోని ముడిపెనపల్లె ను సందర్శించిన జిల్లా వైద్యధికారి డాక్టర్ ప్రభావతి, ఆర్ సి హెచ్ జిల్లా అధికారి రాంమోహన్‌లు ఏఎన్ఎం, డాక్టర్స్‌తో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశం నందు సిబ్బంది తమ తమ పరిధిలో గల గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు సరైన సమయం లో టీకాలు అందించి, వారికీ ఇవ్వవలసిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. వర్షాలు పడుతున్నందున త్రాగు నీరు కలుషితం కాకుండా చూసుకోవాలి అని తెలియజేసినారు. వర్షాల వలన నీరు నిలువ లేకుండా చూడాలని, నిలువ వున్నా నీటిలో దోమలు వృద్ధి కాకుండా చూడాలని, ప్రజలకు అందుబాటులో వుంటూ వారికీ, సరైన సమయంలో మెరుగైన వైద్యసహాయం అందించాలని సూచించారు.పట్టణంలో ఇంటి ఇంటికి వెళ్లి వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. సిబ్బంది వారికీ ఇచ్చిన టీకాలు, మరియు సర్వీస్‌లు సకాలంలో పూర్తి చేసి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో పి.హెచ్.సి డాక్టర్ రంజిత, మురళి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## కుప్పంలో కనక దాస విగ్రహం ఏర్పాటు చేస్తాం...!

**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పంలో కనకదాసు విగ్రహం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో కురబ కులస్తులు కనక దాస జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.కనక దాస చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... కనక దాస కర్ణాటక రాష్ట్రం ఉడిపిలోని శ్రీకృష్ణుడి దర్శనానికి వెళ్లగా అక్కడ ఉన్న అగ్ర కులస్తులు కనక దాస తక్కువ కులస్తుడని గుడికి పంపకపోతే బయట కూర్చుని ఏడుస్తున్న కనక దాస వైపు శ్రీ భగవాన్ శ్రీ కృష్ణ విగ్రహం తిరిగిందంటే ఆయనలోని మహిమ ఎంతటిదో ఇట్టే అర్థమవుతుందన్నారు. కనక దాస జన్మ వార్షికోత్సవాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో జరుపుకునేలా ప్రభుత్వం దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, సత్యేంద్ర శేఖర్, వసంతమ్మ, నియోజకవర్గ కురబ కులస్తులు పాల్గొన్నారు.

## తిరుమలకు చేరుకున్న చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి**

జిల్లాకు చెందిన పార్టీ నేతలే కాకుండా అన్నమయ్య కడప జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు కూడా రేణిగుంట విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

**నేడు శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, సతీమణి భువనేశ్వరి, కుటుంబ సభ్యులు శుక్రవారం తెల్లవారు జామున వెంకటేశ్వర స్వామిని దర్శించుకొనున్నారు. చంద్రబాబుకు స్వాగతం పలికిన వారిలో చిత్తూరు తిరుపతి టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు పులివర్తి నాని, నరసింహ యాదవ్, బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హేమలత సుగుణమ్మ, మాజీ మంత్రి పరసారత్నం, తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, పలు నియోజకవర్గాల ఇన్చార్జులు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్తి, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్, తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, తిరుపతిలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బి ఎల్ సంజయ్, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, పార్టీ కార్యకర్తలుఉన్నారు.

## నూతన వస్త్రాలు పంపిణీ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** దైవ సేవకుల సదస్సు గురువారం జగ్గరాజు పల్లి లోని సెంట్ మార్క్ చర్చిలో యూనిటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేసి దైవ సందేశాన్ని అందించారు. దేవుడు ఎప్పుడూ జీరోని ఎన్నుకొని హీరోలుగా చేస్తారన్నారు. అందుకనే మొట్టమొదటి సు వర్తమానాన్ని గొల్లలకి తెలిపారని, వారు కూడా ఆ వర్తమానాన్ని లోకమంతా ప్రచారం చేశారన్నారు. ఈ సందర్భంగా దైవ సేవకులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యు సి డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు నక్క పాల్ మనోహర్, రెవరెండ్ విండోటి బాబు, పయ్యూరు మోహనయ్య, సి సాల్మన్, చలో మూర్తి, దైవ సేవకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్డుదారుకు రేషన్ అందాలి

### -తహసిల్దార్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి రేషన్ కార్డుకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సబ్సిడీ నిత్యవసర వస్తువులను ఆపరేటర్లు పంపిణీ చేయాలని మండల తహశీల్దార్ లోకేశ్వరరావు అన్నారు. గురువారం పెద్దపంజాణి తాహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు నిత్యవసరాలను కార్డుదారులకు వారి గ్రామాల్లో క్లస్టర్ వారి ఐదు నుంచి పది చోట్ల పాయింట్లు నిర్దేశించి ఎండియు వాహనం ద్వారా పంపిణీ చేయాలని ఆపరేటర్లను ఆదేశించారు. డీలర్లు సరైన తూకంతో బియ్యం దిగుమతి చేసుకోవాలని ఆన్లైన్ స్టాక్ రిపోర్ట్ మేరకు డీలర్ వద్ద బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. అదేవిధంగా పోర్టబులిటీ కార్డులు కూడా బియ్యం పంపిణీ చేయాలని ఎండియు ఆపరేటర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీలర్ సంఘం నాయకులు, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘుల మహిళలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

### - డి ఆర్డి ఏ పిడి తులసి



స్వయం సహాయక సంఘుల మహిళలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయలని సమావేశం లో మాట్లాడుతున్న డి ఆర్డి ఏ పి డి తులసి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేయాలని డిఆర్డిఏ పిడి తులసి తెలిపారు. గురువారం డిఆర్డిఏ సమావేశపు మందిరం లోజగనన్న పాల వెల్లువలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులవారి అధ్యక్షతన డి.ఆర్.డి.ఏ., మండల ఏ.పి.యంలు., సి.సి.లు., మండల స్థాయి పశు సంవర్ధక శాఖ సిబ్బంది మరియు జిల్లా సహకార సంఘం సిబ్బందితో సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఆర్థిక స్వావలంబన కు కృషి చేయాలన్నారు. జగనన్న పాల వెల్లువలో పశువుల కొనుగోలునకు బ్యాంకుల సహకారముతో లోన్లు మంజూరు పై శిక్షణ ఇవ్వడం, దీనిలో భాగంగా వై.యస్.ఆర్.చేయూతలో లబ్ధి పొందిన సంఘ సభ్యులకు ఇది వరకే పశువులు వున్న వారికి మరియు కొత్తగా కొనుగోలు చేయుటకు బ్యాంకుల ద్వారా అనుసంధానం చేయించడం జరుగుతుందన్నారు.

# అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్ న్యూస్:**

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 10వ, 11వ, 12వ వార్డులకు సంభందించి డికేపల్లి సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు. భరత్ మాట్లాడుతూ. చంద్రబాబు హయాంలో ప్రతి పనికి రేటు కట్టి జన్మభూమి కమిటీలు లంచం డిమాండ్ చేశాయి, కానీ సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా, అవినీతికి తావు లేకుండా 2.40 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిందని అన్నారు.కుప్పం మున్సిపాలిటీ లోని 10,11,12 వ వార్డు సంబంధించిన డి. కె. పల్లి సచివాలయం 1లో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం స్థానిక వార్డు కౌన్సిలర్లు విజయ్, మోహన్ రాం, ఇంచార్జ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భరత్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్.



జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలను సచివాలయంలో ప్రజల ముందు ప్రదర్శించడం జరిగింది. సచివాలయ అభివృద్ధిలో డిబిటి మరియు నాన్ డిప్యూటీ మొత్తం 37,09,85,514 రూపాయలను అందించడం జరిగిందని తెలిపారు.ఇది మన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ప్రజలకు తెలియజేశారు. ఎమ్మెల్సీ భరత్ రానున్నఎన్నికల్లో నన్ను మీ బిడ్డగా అన్నగా తమ్ముడిగా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. చైర్మన్ డా. సుధీర్ మాట్లాడుతూ మన స్థానిక ముద్దుబిడ్డ భరత్ మనకు అందుబాటులో ఉండి నిత్యం మనతో మమేకమై అభివృద్ధి పనులను ముందుండి నడిపిస్తున్న నాయకుడిని మనము కచ్చితంగా ఎన్నుకోవాలని భరత్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకొని మంత్రిగా చేసుకోవాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన స్థానిక వార్డు కౌన్సిలర్ విజయ్, మోహన్ రాం, ఇంచార్జ్ ప్రభాకర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైస్ ఛైర్మన్ హాఫీజ్,రంగన్న, సోము,సయ్యద్ అలీ, మునిరాజ్, గణపతి,మైనారిటీ అధ్యక్షులు సర్దార్ భాషా, సేవ దళ్ అధ్యక్షులు టికె చంద్రశేఖర్, ఏ.ఎమ్.సి డైరెక్టర్ కదిరప్ప, ఎక్స్ సర్పంచ్ వెంకటేష్, సచివాలయ కన్వీనర్లు, ఆంజనేయ గుడి చైర్మన్ కుమరేషన్, కో. కన్వీనర్ జయశంకర్, బూత్ లెవల్ ఏజెంట్స్,వైసీపీ లీడర్లు,వివిధ హోదలో ఉన్న నాయకులు, లబ్ధిదారులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న పైనే ప్రజలందరికీ నమ్మకం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జగనన్న పైనే ప్రజలందరికీ నమ్మకమని ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి తెలిపారు. గురువారం పెనుమూరు మండలం రామకృష్ణాపురం గ్రామ సచివాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో నెలకంఠేశ్వర రెడ్డి, స్థానిక సర్పంచ్ దూది వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా



విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందిస్తున్న ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడం ఖాయమన్నారు. స్థానిక సర్పంచి వెంకటేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందిస్తున్న వాలంటీర్లను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జి దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి నరసింహారెడ్డి, నల్లబోతు భూపతి నాయుడు, రావీళ్ళ చెన్నకేశవులు నాయుడు, మోరుం త్యాగరాజు, పులికింటి విశ్వనాథం, కలవకుంట దొరస్వామి, అగ్రహారం మోహన్, జ్ఞాన కిషోర్, దొరైరాజా, అట్లవారిపల్లె జగ్గయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారంలో అగ్ని ప్రమాదం

**వి.కోట, మేజర్‌న్యూస్:**

వి.కోట పట్టణంలో సోఫాలు తయారు చేసే షెడ్డులో మంటలు చెలరేగి కోళ్ల ఫారం పూర్తిగా దగ్ధమైన సంఘటన గురువారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో షెడ్డులో ఓవైపు చెలరేగిన మంటలు క్రమేపి గాలికి పూర్తిగా అలముకున్నాయి.క్షణాల వ్యవధిలోని కోళ్ల ఫారం మొత్తం తయారీ సామాగ్రికి మంటలు వ్యాపించడంతో సుమారు నూరు అడుగుల దూరం మేరకు రోడ్డు దట్టమైన పొగ మంటలు వ్యాపించాయి.గమనించిన పరిసరాల వారు యజమానికి తెలిపి అప్రమత్తమ అయ్యేసరికి మంటలు ఆకాశానికి ఉవ్వెత్తనగిసిపడ్డాయి.సమాచారం తెలుసుకున్న అటవీ,విద్యుత్ శాఖ, పోలీస్,రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.స్థానికంగా ఫైర్ స్టేషన్ అందుబాటులో లేకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది కోసం కుప్పంకు సమాచారం ఇచ్చారు.ఘటన స్థలానికి చేరుకునే లోపు స్థానికులు మంటలు వెనుక వైపు వ్యాపించకుండా జెసిబి సాయంతో షెడ్డును తొలగించారు. వి కోట మండలం కే కొత్తూరుకు చెందిన సయ్యద్ అక్కడ సోఫాల తయారీ యూనిట్ను నిర్వహించేవారు. ఈ ప్రమాదంలో పది లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు పేర్కొన్నారు. కరెంట్ షాక్ సర్క్యూట్ తోనే మంటలు చెలరేగినట్లు సమాచారం.

## వివక్ష సూపితే కఠిన చర్యలు

**వి.కోట, మేజర్‌న్యూస్:**

దళితుల పట్ల ఇతర వర్గాలు వివక్ష సూపితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ వై.చిట్టి బాబు, సీఐ లింగప్ప తెలిపారు.పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా జవునిపల్లి పంచాయతీ నక్కనపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ ప్రజానీకం పట్ల అగ్రవర్ణాలు చిన్న సూపు చూస్తే,గుడుల్లో ప్రవేశాన్ని అడ్డుకుంటే దారుల్లో నిలుపుదల చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దళిత కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజలు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.సిసి రోడ్లు, స్మశానానికి దారి,మురుగునీటి కాలువ నిర్మాణం, త్రాగునీటి సరఫరా సక్రమంగా అందించక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అధికారులకు విన్నవించారు.భారత ప్రభుత్వం పౌరులందరినీ సమానంగా చూడాలన్న సంకల్పంతో పౌర హక్కుల చట్టాన్ని తీసుకొచ్చిందని తాసిల్దార్ పేర్కొన్నారు.అంటరానితనాన్ని రూపుమాపి సమ సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా దళిత వర్గాలకు భారత రాజ్యాంగం హక్కులు కల్పించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ ఉలగణనాథ్ గణపతి,ఆర్ఐ మోహన్ రెడ్డి, వీఆర్వో సులేమాన్, వీఆర్ఏలు, ప్రసాద్,ఆనంద్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నారాయణ వనం మండలం ఓ మంచి నాయకుడును కోల్పోయింది



**నారాయణవనం, మేజర్ న్యూస్:** పెద్దాయనగా తిరుగులేని నాయకుడిగా ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ విజయం సాధించే దిశగా మండలాన్ని ఓ పట్టు కలిగిన పి సుదర్శన్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఈరోజు ఆయన మరణించడం ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పి సుదర్శన్ రెడ్డి గ్రామపంచాయతీకి విఎం మరియు విఆర్‌ఓగా పని చేశారు. ఆయన మొదటిసారిగా 1990లో రాజకీయానికి ప్రవేశించి నారాయణ మండల అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. అప్పటినుంచి ఇప్పటివరకు రాజకీయంలో కొనసాగుతూ తలకట్టు ఓ ప్రత్యేక ముద్రను వేసుకున్న పి సుదర్శన్ రెడ్డి. ఆయన ఇంటి వద్ద నుంచే రాజకీయం చేసే చాణిక్యుడు ఆయన ఎందరికో ఆదర్శప్రాయుడు అలాంటి నాయకుడిని నారాయణవనం మండల ప్రజలు పోగొట్టుకోవడం దురదృష్టకరం ప్రతి వ్యక్తి మరణించడం సహజం కాబట్టి ఆయన మరణం కూడా తప్పలేదు. ఆయన స్థానాన్ని భర్తీ చేసే నాయకుడు నారాయణవనం మండలంలో ఎవరు లేదు. అలాంటి మహోన్నత నాయకుడు మరణించడం పలువురు మంత్రులు నాయకులు పార్టీలకు అతీతంగా ప్రగాఢ సంతాప తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుదర్శన్ రెడ్డి బౌతిక కాయానికి నేతలు నివాళి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మరణించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మాజీ మంత్రి రెడ్డివారి చెంగా రెడ్డి, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ లు నారాయణవనంలోని సుదర్శన్ రెడ్డి ఇంటికి చేరుకొని ఆయన బౌతిక్ కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ రెడ్డి కుమారుడు ఎంపీపీ దివాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తికి గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడిన సంఘటన పుంగనూరు మండలంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు రామసముద్రం రోడ్డు లోని పాములకుంట వద్ద ద్విచక్ర వాహనం, ఆటో ఎదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గమనించి 108 ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగేశ్వరి వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని అమ్మపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సీనియర్ పాత్రికేయులు వాటంభేటీ. రవి బార్య నాగేశ్వరి తృతీయ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు, స్కెచ్ పెన్నులు, పెన్సిల్స్, స్విట్లు వాటంబేటి. నిషికేష్ సమక్షంలో గ్రామ వైయస్సార్సీపి పార్టీ ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మపాళెం వైయస్ఆర్సీపీ నేత యుగంధర్ రెడ్డి, సీనియర్ పత్రిక విలేకరి శీను,వాటంబేటి. రవి,కోటా చంద్రశేఖర్,దనశేఖర్,బాలు, గంధం. చంద్రశేఖర్, దేవళ్ల అంకయ్య, సర్పంచ్ అంకయ్య, గ్రామస్తులు శరతబాబు, నాగరాజు, రామసుబ్బయ్య, నాగేష్, బాలరాజు, పాఠశాల కమిటీ ఛైర్మన్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు వీధి దక్షిణాది కుమార్ కుటుంబ సభ్యులకు సిపాయి భరోసా



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రాజెక్టు వీధిలో నివాసం ఉంటున్న దక్షిణాది ముని కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా గురువారం అతని కర్మ క్రియలు రోజున చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం సిపాయి భరోసా 40 రకాలు సరుకులతో కూడిన నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి అందించారు అలాగే వారి పిల్లలను ఓదార్చారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రెడ్డి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ స్వామి రెడ్డి భరత్ కుమార్ రెడ్డి, బజాజ్ మురళీకృష్ణ, సున్నపు బాలసుబ్రమణ్యం, రెడ్డివారి హరికృష్ణ రెడ్డి, దక్షిణాది గోపి చిన్న, కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యతో ఉజ్వల భవిష్యత్తు




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం ఉన్నత పాఠశాల బాబు అగ్రహారంలో జరిగిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశంలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కేవీబీ పురం మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సోషల్ ఫోరం ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోషియల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కూనాటి సురేష్ ఈ సమావేశానికి ప్రత్యేక పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్రానికి అవసరమైనటువంటి డిజిటల్ పవర్ పాయింట్లు, వీడియోలు, పాఠ్య ప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు, బోధన అభ్యసన సామాగ్రి, బోధన మెలకువలు, ఆన్లైన్ క్విజ్జులు, మోడల్ పేపర్లు మొదలగునవి రాష్ట్ర ఫోరం తయారుచేసి అన్ని జిల్లాలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం డిజిటల్ విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నదని దీనిని అందరూ గమనించాలని తెలిపారు. వీటిని ప్రతి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఉపయోగించుకునేలా చూడాలని, అందుకోసం పాఠశాల కాంప్లెక్స్ స్థాయి ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో గౌరవాధ్యక్షులుగా బెల్లం సుధాకర్, అధ్యక్షులుగా మాధవయ్య, ప్రధాన కార్యదర్శిగా కుమార్, సహకార్యదర్శిగా వేములయ్య, కోశాధికారిగా చలం, మహిళా ప్రతినిధిగా నాగ శిరోమణి, ఉపాధ్యక్షులుగా నజీర్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి పేద వాడి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలో డాక్టర్ రష్మిత**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో చింత గుంటూరు గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ రశ్మిత తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు75మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, శ్రీలక్ష్మి ప్రియాంక యమునా సుచిత, కోకిల, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు స్వాగతం పలికిన మండల నాయకులు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిదర్శనానికి వస్తున్న శుభ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజక వర్గ ఇంచార్జీ డాక్టర్ థామస్ తమ్ముడు నిధి ఆధ్వర్యంలో రేణిగుంట విమానాశ్రయంలో చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలకడానికి బయలుదేరిన కార్వేటినగరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో స్వాగతం పలికారు.

## క్యాంపస్ డ్రైవ్‌లో గేట్ విద్యార్థుల విజయం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** క్యాంపస్ స్పెషల్ డ్రైవ్‌లో అత్యుత్తమ ప్రతిభతో గేట్ కళాశాల విద్యార్థులు విజయం సాధించారు. సత్వ ఇన్ఫోటెక్ సకారంతో ఎస్జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో 28న క్యాంపస్ డ్రైవ్ చేపట్టారు. ఇందులో గేట్ డిగ్రీ కళాశాల, బీఎస్సీ, బీకాం కు చెందిన 12 మంది విద్యార్థులు వర్క్ ఫోర్సులో గ్లోబల్ లీడర్ అయిన సదర్ ల్యాండ్ కంపెనీలో స్థానాలు కైవసం చేసుకున్నారు. ఎంపికైన విద్యార్థులు అకాడమిక్ ఎక్సలెన్స్ పట్ల గెట్ కళాశాల నిబద్ధతను ప్రదర్శిస్తూ అసాధారణమైన నైపుణ్యాలను విద్యా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అకాడమియా, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో సత్వ ఇన్ఫోటెక్ కీలక పాత్ర పోషించింది. ఈ మేరకు గురువారం ఎంపికైన విద్యార్థులను గేట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఆయనతోపాటు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాజశేఖర్, ఎం రమేష్ లు విద్యార్థులను అభినందించారు.

## బిజెపి మండల అధ్యక్షుడుగా ధనజయ నాయుడు ఏకగ్రీవం



సమావేశంలో పాల్గొన్న బిజెపి పార్టీ శ్రేణులు

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల బిజెపి అధ్యక్షుడు ధనంజయ నాయుడు ఏకగ్రీవం ఎన్నికయ్యారు చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు గుడిపాల మండల సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు సి.ధనంజయులు నాయుడు లను ఏకగ్రీవంగా ,మండల ఇన్చార్జి మరియు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి బాబు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు ధనంజయ నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి శ్రమించి ప్రజలలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా, ప్రతి బిజెపి నాయకులను కలుపుకొని పని చేస్తానని ధనంజయ నాయుడు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడమే ముఖ్యదేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, అసెంబ్లీ కన్వీనర్ మోహన్ నాయుడు,యస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజ్, యస్టీ మెర్చా జిల్లా అధ్యక్షులు జి.చంద్రన్, సెంట్రల్ మండల అధ్యక్షులు జి.షణ్ముగం,నాయకులు యం.శ్రీధర్, కె.నిత్యానందం, దేవ, మధు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పట్టిక ఆవిష్కరణ



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** వరదయ్యపాలెం రెండవ సచివాలయం ఆవరణలో ఈఓ బసిరెడ్డి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం రాజు ఆధ్వర్యంలో, సర్పంచ్ జ్యోతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ బొప్పన పద్మావతి, మాజీ సర్పంచ్ కే వెంకటయ్య(చిన్న), దామోదర్ రెడ్డి, వినోద్, సమక్షంలో పట్టికను ఆవిష్కరించారు. వరదయ్యపాలెం రెండవ సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ(డిబిట్టీ)ద్వారా 23రకాల సంక్షేమ పథకాల ద్వారా 13,25,51,262/- లు అందించగా పరోక్ష ప్రయోజనాలు (నాన్ డిబిటి)8 పథకాల ద్వారా 3,83,87,285/- మొత్తం కలిపి 17,09,38,547/-రూపాయలు అందించారని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న చిత్తూరు టీడీపీ నాయకులు



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం వద్ద గురువారం చిత్తూరు మండల టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిత్తూర్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూర్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జయచంద్ర నాయుడు, శశికర్ బాబు, రఘు, రాజేంద్ర, కాశి, రమూర్థీ, కంద, గిరి, సురేష్, సహదేవ, మల్లీశ్వరి నాయుడు, బాలకృష్ణ నాయుడు, రాజా, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ సంకల్పయాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు



**పెద్దపంజాణి,మేజర్‌న్యూస్:**
పెద్దపంజాణి మండలం రాజుపల్లి పంచాయతీలోని పలు గ్రామాల్లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు మరియు సాధనలను ప్రచార రథం ఎల్ఈడి స్క్రీన్ పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బిజెపి నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీతోనే దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి బిజెపి అధ్యక్షులు ప్రభాకర్, గంగవరం శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు మధు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి వెంకటాద్రి, పలమనేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ హేమంత్ తదితర ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, పాల్గొన్నారు.

## చంద్రబాబు కు స్వాగతం పలికిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి, మేజర్ న్యూస్:**
తిరుమల శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు గురువారం జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి నేరుగా తిరుమలకు బయలుదేరి వెళ్లారు.



## అమెరికా అంతరిక్ష సంస్థకు శ్రీసిటీ-వీఆర్వీ పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతి

**శ్రీసిటి, మేజర్‌న్యూస్:**
శ్రీసిటీలోని వీఆర్వీ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ పరిశ్రమ, గడచిన వారంలో ఒక ప్రముఖ యుఎస్ ప్రైవేట్ అంతరిక్ష సంస్థకు పలు భారీ ద్రవ ఆక్సిజన్ నిల్వ ట్యాంకులను ఎగుమతి చేయడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించింది. 37 మీటర్ల పొడవు,6 మీటర్ల వ్యాసం, 200 టన్నుల బరువు కలిగిన ఈ భారీ నిల్వ ట్యాంక్,విఆర్వి యొక్క ఇంజనీరింగ్ మరియు క్రయోజెనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో సంస్థ ప్రతిభను చాటి చెప్పింది. అంతరిక్ష రంగం అవసరాలకు అనుగుణంగా భారీ క్రయోజెనిక్ నిల్వ ట్యాంకుల తయారీలో ప్రపంచవ్యాప్త గుర్తింపు వీఆర్వీ కి దక్కింది. క్రయోజెనిక్ స్టోరేజ్ సొల్యూషన్స్‌లో తమ స్థానాన్ని పటిష్టం చేస్తూ,ఈ మైలురాయిని అధిగమించినందుకు తాము గర్విస్తున్నామంటూ వీఆర్వీ మేనేజింగ్ డైరెక్టర్ జివెల్ రంగ్నేకర్ పేర్కొన్నారు. అత్యంత నైపుణ్యం కలిగిన తమ బృందం,శ్రీసిటీలోని తమ అత్యాధునిక ప్లాంట్ తో కలసి,ఏరోస్పేస్ పరిశ్రమ అవసరాలను తీర్చడానికి నూతన ఆవిష్కరణలతో ప్రపంచ స్థాయి ధీటైన ఉత్పత్తులను అందించడానికి నిబద్ధతతో పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆత్మనిర్భర్, 'మేక్ ఇన్ ఇండియా' చొరవ మేరకు నిబద్ధత, కృషితో కీలక



రంగంలో ఎగుమతులు చేపట్టి మరో మైలు రాయిని అధిగమించిన వీఆర్వీ సంస్థను ప్రశంసిస్తూ,వీఆర్వీ యాజమాన్యానికి సిబ్బందికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలిపారు. శ్రీసిటీలో ప్రవేశించిన మొట్టమొదటి సంస్థ వీఆర్వి అని,ఆగస్టు 8, 2008 న,శ్రీసిటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో, అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి లాంఛనంగా దీనికి భూమిపూజ చేశారని గుర్తు చేశారు. వి ఆర్ వి పరిశ్రమ, భారతదేశంలో నాణ్యత, నూతన ఆవిష్కరణలతో దాదాపు 15 సంవత్సరాలుగా భారీ క్రయోజెనిక్ స్టోరేజీ ట్యాంకులను భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో),మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలకు సరఫరా చేస్తోంది. 2019 మే నెలలో ఇస్రో యొక్క సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ఎస్ డి ఎస్ సి) షార్‌కు ద్రవ నైట్రోజన్ షీల్డ్‌తో కూడిన భారీ లిక్విడ్ హైడ్రోజన్ నిల్వ ట్యాంక్‌ను సరఫరా చేయడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇటీవలి 'చంద్రయాన్' విజయవంతమైన ప్రయోగంలోను ఈ కంపెనీ ఉత్పత్తులు వినియోగించడం గమనార్హం. వి ఆర్ వి నిరంతర విజయం సంస్థను అంతరిక్ష పరిశోధన మరియు సాంకేతికతలో ముందంజలో ఉన్న సంస్థలకు నమ్మకమైన భాగస్వామిగా నిలిపింది. ఏరోస్పేస్ పరిశ్రమ వృద్ధికి తోడ్పడటంతో పాటు,కోవిడ్-19 సంక్షోభ సమయంలో కీలక పాత్ర పోషించి దేశవ్యాప్తంగా వైద్య ఆక్సిజన్ సిలిండర్లు, నిల్వ ట్యాంకులను వి ఆర్ వి సరఫరా చేసింది. శ్రీసిటీ విరాళంగా తిరుపతి స్విమ్స్,బర్డ్,రుయా హాస్పిటల్స్ తో సహా తిరుపతి, నెల్లూరు జిల్లాలలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అందచేసిన ఆక్సిజన్ నిల్వ ట్యాంకులను సకాలంలో సరఫరా చేసి వీఆర్వీ ఎంతో సహకరించింది. వివిధ ద్రవ వాయువుల నిల్వ, పంపిణీ, బాష్పీభవనం కోసం ఉత్పత్తుల రూపకల్పన మరియు తయారీలో ప్రత్యేకత కలిగిన వి ఆర్ వి క్రయోజెనిక్ సాంకేతికతను మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తోంది.

## మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ

**పాకాల, మేజర్‌న్యూస్:**
తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో మామిడిలో నీరు అవసరానికి మించి ఇచ్చిన తోటలలో,వర్షాల కారణంగా బ్లాక్ బాండ్ అనే తెగులు మామిడి తోటలను గురువారం గమనించడం జరిగిందని తెలిపారు. ఈ తెగులు సోకిన కొమ్మలపైన 5 నుండి10పొడవు గల నల్లని వలయాలను గమనించవచ్చు అని చంద్రగిరి,పాకాల మండలాల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ తెలిపారు. పాకాల మండలం మొగరాల పంచాయతీ లోని రైతుల మామిడి తోటలను పరిశీలించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ తెగులు సోకిన చెట్టుకు పంట దిగుబడి తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక రైతులు ఈ వలయాకారపు మచ్చలను కొమ్మలపైన గమనించి నపుడు కాపర్ అక్సీ క్లోరైడ్ శిలీంధ్ర నాశిని మందును పేస్ట్ లాగా చేసి మచ్చలపైన బ్రష్ తో పూయడం కానీ,కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా.లు లీటర్ నీటికి కలిపి చెట్టు కొమ్మలు బాగా తడిచే లాగా15 రోజుల వ్యవధిలో



మూడు సార్లు పిచికారీ చేయడము వలన ఈ తెగులును సమర్థవంతంగా నివారించవచ్చు అని తెలిపారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా(ఏఐసీ)కేంద్ర ప్రభుత్వ సంస్థ వారు మామిడిలో వాతావరణంలో వచ్చే ప్రతికూల మార్పుతో పంట నష్టాలనుండి మామిడి రైతులను ఆదుకొనుటకు తక్కువ ప్రీమియంతో సంపూర్ణ రీతూ కవచ్ (ఎస్.ఆర్.కె)అనే భీమా పథకంతో ముందుకు రావడం జరిగింది. ఆసక్తి కలిగిన రైతులు ఎకరాకు 1416 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. 2023 డిసెంబర్ 15 నుండి 31 మే 2024 వరకు అధిక వర్షపాతము,అధిక ఉష్ణోగ్రత మరియు గాలిలో తేమ శాతం,ఉష్ణోగ్రతలో వ్యత్యాసము,అధిక గాలి వేగము వంటి అంశాల ఆధారంగా మాత్రమే ఎకరానికి 24000 రూపాయల భీమా ఏఐసీ ద్వారా రైతుకి ఇవ్వడము జరుగుతుంది. ఆశక్తి గల రైతులు డిసెంబర్ 14 తేదీ లోపు ప్రీమియంతో పాటు,రైతు అధార్,బ్యాంక్ పాస్ బుక్,పట్టాదార్ పాస్ బుక్,కౌలు రైతు అయితే కౌలు దారు ధృవ పత్రమును తీసుకుని ీసా కేంద్రాలను కానీ ఏఐసీ ఇన్సూరెన్స్ ఏజెంట్ ను కానీ సంప్రదించ వలెను. సాధారణ వాతావరణ పరిస్థితులు ఉన్నప్పుడు ఎటువంటి భీమా చెల్లించడం జరగదు అని రైతులు గమనించగలరు అని చంద్రగిరి ఉద్యాన అధికారిణి తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కోడము వలన ప్రతికూల వాతావరణ పరిస్థితులనుండి మామిడికి వచ్చే నష్టాన్ని బీమా ద్వారా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

## కనకదాస జీవితం యువతకు స్ఫూర్తి: కలెక్టర్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
భక్త కనకదాసు గొప్ప భక్తుడు తత్వవేత అని, మహనీయులైన కనకదాసు జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం భక్త కనకదాసు జయంతి వేడుకలను జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్ర్యమానికి జిల్లా కలెక్టర్, కురుబ సంఘ నాయకులు అధికారులతో కలిసి కనకదాసు చిత్ర పటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ భక్త కనక దాస ఒక గొప్ప భక్తుడు, తత్వవేత్త అని మహనీయుల జీవితం, వారి అడుగు జాడలు యువత అలవర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగ జరుపుకుంటున్నామన్నారు. కనకదాసు సైనిక కుటుంబంలో జన్మించి, గొప్ప సైనికుడిగా విధులు నిర్వహించారని యుద్ధంలో తనకు కలిగిన శారీరిక భాదలు, సంఘటనలు చూసిన తర్వాత మార్పు చెంది ఒక మహాకవిగా మారాడన్నారు. కులమతాలకు అతీతంగా అందరు సమానమేనని ఎవరికైనా మోక్షాన్ని పొందే అవకాశం ఉందని, గొప్పగా చెప్పిన వ్యక్తులలో కనకదాసు ప్రథమమన్నారు. కనకదాసకి తిరుపతికి ఎంతో అనుబంధం ఉందని, కన్నడలో కవిగా ఉన్నపటికీ ఎక్కువ కాలం తిరుపతిలోనే ఉన్నారన్నారు. జయంతి, వర్ధంతిలలో స్మరించుకోవడం వల్ల వారి జీవితాల నుండి మనం స్ఫూర్తిని పొందుతామన్నారు. డిసెంబర్ నెలలో జరగనున్న కుల గణనలో అందరు తమ ఉపకుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కుల సంఘాల లోని నాయకులు తమ కులాల వారిని చైతన్య పరచేలా సమావేశాలు నిర్వహించాలన్నారు. సంఘం వారు తిరుపతిలో



కనకదాస భవన నిర్మాణానికి స్థలం అడిగారని, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ, కురవ సంఘ సీనియర్ సభ్యులు జయన్న జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి భాస్కర్ రెడ్డి, నంజుండప్ప, వెంకటనారాయణ, రమణ, రెడ్డి కుమార్, మంగిరి రెడ్డప్ప, రామచంద్ర, బిసి సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు రానున్న ఎన్నికల్లో మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని పెద్దపంజాణి మండల కన్వీనర్ బాగారెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలంలోని కొళత్తూరు పంచాయతీలో ఏపీకి మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 98శాతం నెరవేర్చాడని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను అర్హులందరికీ అందిస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. 2024 లో జరుగనున్న ఎన్నికల్లో వైసిపి హయాంలో జరిగిన సంక్షేమ పథకాల అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి జగన్మోహన్ రెడ్డినిఆదరించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్రెడ్డి, కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు, ఏపీఎం కృష్ణప్ప, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మమ్మ, స్థానిక నాయకులు కిరణ్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

**- అధికారులకు కమిషనర్ ఆదేశం**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
వాతావరణ శాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలకు సహాయక చర్యలు అందించే నేపథ్యంలో అవసరమైన వాహనాలు, సిబ్బంది అందుబాటులో ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. తుపాన్ హెచ్చరికలను దృష్టిలో వుంచుకొని మునిసిపల్ కార్పొరేషన్లోని అన్ని విభాగాల అధిపతులతో కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఏదైనా అవసరం వస్తే 08772256766 హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని గొల్లవానిగుంట, కోరమీనుగుంట, పూలవాని గుంట ప్రాంతాలు వర్షాల కారణంగా ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున నగరపాలక సంస్థ సిబ్బంది ఆయన ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి సూచించారు. రేణిగుంట రోడ్డు హిరో హెూండా షోరూమ్ వద్ద కుంగిన రోడ్డును కమిషనర్ హరిత పరిశీలిస్తూ ప్రమాధ సూచిక బోర్డును ఏర్పాటు చేసి, త్వరగా మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, రవీంధ్ర రెడ్డి, మహేష్, నరేంద్ర, మేనేజర్ చిట్టిబాబు, శానిటరి సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాస జయంతి వేడుకలు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:**
కర్ణాటక రాష్ట్రంలో ప్రాముఖ్యత కలిగిన కవి భక్త కనకదాస అని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు. కనకదాస జయంతి సందర్భంగా గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో భక్త కనకదాస జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్త కనకదాస చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, బిసి వెల్ఫేర్ అధికారి రబ్బాని బాషా, బిసి కార్పొరేషన్ ఈడి శ్రీదేవి, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాథ్, తదితరులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ కనకదాస కర్ణాటక రాష్ట్రంలో హవేరీ జిల్లా, బాద గ్రామంలో బీరప్ప , బాచమ్మ దంపతులకు కనకదాసు 1509 సం.లో జన్మించారన్నారు. కనకదాస గొప్ప తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త అని, కర్ణాటక సంగీతం



కోసం కన్నడ భాషలో రచించిన కీర్తనలు, ఉపభోగాల వలన బాగా ప్రాచుర్యం పొందారన్నారు. ఇతను బాగా చదువుకొని సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేశారని, చిన్న వయస్సులోనే ఇతను నరసింహ స్తోత్రం, రామధ్యాయ మంత్రం, మోహన తరింగిణి అనే కవిత్వాలను రచించారని, సామాన్యులకు అర్ధమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ, కీర్తనలు రాస్తూ, వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యారని తెలిపారు. కనకదాస రచించిన కవితలను చదివి అందులోని మంచిని గ్రహించాలని విద్యార్థులకు సూచించారన్నారు. కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాథ్ మాట్లాడుతూ కనకదాస కన్నడ నాట గొప్ప కవి అని, దైవ చింతనలతో గొప్ప కావ్యాలను రచించారని, తత్వవేత్త అని అన్నారు. కర్ణాటక రాష్ట్రం ఉడిపి దేవాలయంలో కనకదాసకు కృష్ణుడు దర్శన భాగ్యం కల్పించినట్లు చెప్పుకుంటారన్నారు. కనకదాస పేరు పైన ఉడుపిలో స్థూపం ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కనకదాస జయంతి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, కురాబ సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికే వార్డు బాట

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలో 22 వ వార్డులో బాట కార్యక్రమం గురువారం ముగిసింది.వార్డు ఇంచార్జ్ అరుల్ ఆధ్వర్యంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ 22వ వార్డులో వార్డు బాట విజయవంతంగా ముగించడం జరిగిందని తెలిపారు. వార్డులో కొన్ని సమస్యలు చైర్మన్ దృష్టికి రాగా కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. మరికొన్ని సమస్యలు డ్రైనేజీ సిసి రోడ్డు ఇటువంటివి వార్డుకు సంబంధించిన పనులన్నింటినీ కచ్చితంగాఎమ్మెల్సీ భరత్ దృష్టికి తీసుకోపోయి జి జి ఎంపీ నిధుల ద్వారా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా 22వ వార్డు పైబాటలో ఉన్న అంగన్వాడి బిల్డింగ్ సొంత బిల్డింగ్ లేక బాడుగ బిల్డింగులో స్కూల్ జరపడం జరుగుతున్నది, చైర్మన్ దృష్టికి రాగా ప్లేస్ ఐడెంటిఫై చేసి అంగన్వాడి బిల్డింగ్ కు భూమి పూజ కూడా చేయడం జరిగింది. స్థానిక 22 వార్డ్ లీడర్లుకు,కార్యకర్తలకు చైర్మన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా డా.సుధీర్ 22 వ వార్డు ఇన్చార్జ్ అరుల్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మోహన్ రాం, రంగన్న,సయ్యద్ అలీ, సోము, మునిరాజు, సురేష్,అంజన్యాయ స్వామి గుడి చైర్మన్ కుమరేషన్,వక్ఫ్ బోర్డ్ సభ్యులు అలీ బాయ్,సచివాలయ కన్వీనర్ మురళిదర్,సిడిపిఓ అరుణశ్రీ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మున్సిపల్ సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు, ఆశ వర్కర్లకు, ఏఎన్ఎం నర్సులకు, ఐసిడిఎస్ సిబ్బందికి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు చైర్మన్ డాక్టర్ సుధీర్.

## ఎంఎం విలాసం సచివాలయంలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం మండలంలోని ఎం ఎం విలాసం సచివాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక పవన్ కుమార్. ఎంపీ టి సి సభ్యులు దేశమ్మ, మండల కన్వీనర్ శేఖర్ రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన దాని కంటే



ఎక్కువ సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి అదే విధముగా చూడాలని సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయ విధముగా ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్ట ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహిని దక్కిందని అన్నారు మండలంలోని రాష్ట్రంలో నిరుపేదల కోసం జగనన్న ఇంటి స్థలాలు,అమ్మ ఒడి,డ్వాక్రా రుణ మాఫీ తదితర పథకాలు ప్రవేశపెట్టారని అందుకే మనం మళ్ళీ జగన్ని గెలిపంచుకోవాలని అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలేరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రములో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని అన్నారు.అందుకే మన మందరం మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ని చేసుకొనే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఘనత జగనన్నకి దక్కిందని అన్నారు.2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ జెండా ఎగరేసి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని అన్నారు. అనంతరం సచివాలయంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల సంబంధించి డిస్ప్లేను ప్రదర్శించారు, జెండా ఆవిష్కరించారు . కార్యక్రమంలో జేఎస్ఎస్ కన్వీనర్ పురంధర్, కృష్ణాపురం జలాశయం మాజీ అధ్యక్షులు చందు రాజు సచివాలయ వాలంటీర్లు గృహ సారథులు, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవోపీఆర్డి లక్ష్మీపతి పాల్గొన్నారు.

## ఓటరు నమోదు శిబిరాలలో బిఎల్వోలు అందుబాటులో ఉండండి

**-జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:**
ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. డిసెంబర్ 2, 3 తేదీలలో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక శిబిరాలలో బి ఎల్ ఓ లు అందుబాటులో ఉండి ఓటరుల నుండి క్లైమ్ లను స్వీకరించాల్సిందిగా తెలిపామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక శిబిరాల నిర్వహణను మండల తహశీల్దార్ లు, ఆర్డిఓ లు, ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ - 2024లో భాగంగా 2023 అక్టోబర్ 27న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కావడం జరిగిందని, అందులో ఓటు లేకుంటే డిసెంబర్ 9వ తేదీ లోపు దరఖాస్తు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని, వచ్చే ఏడాది జనవరి 1, ఏప్రిల్ 1, అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా ఫారం-6 కింద ఓటరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమంలు

**కుప్పం, మేజర్‌న్యూస్:**
మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులను ప్రజల అవసరాల దృష్ట్యా మౌలిక వసతులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. వార్డుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులో మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒకరు సహకరించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు.



# భారతీయ జ్ఞానాన్ని భావితరాలకు అందజేస్తాం - రిజిస్ట్రార్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ జ్ఞానానికి మూలమైన, ఆనాటి జ్ఞానసంపదకు ప్రతిరూపాలు ప్రాచీన మాతృకాగ్రంథాలు అని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ అన్నారు. అత్యంత విలువైన సుమారు 34 ప్రాచీన మాతృకాగ్రంథాలను రాజమహేంద్రవరంకి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్, ఆర్.వి.వి.గోపాలాచార్యులు వితరణగా ఇచ్చారు. ఈ మేరకు గురువారం భారతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె. రమాశ్రీ, జ్యోతిషవిభాగం వరిష్టాచార్యులు ప్రొ.శ్రీపాదభట్ సమక్షంలో మాతృకాగ్రంథాలను విశ్వవిద్యాలయం డిప్యూటీ లైబ్రేరియన్ డా.ఎన్.వసంత్ కి గోపాలాచార్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమూల్యమైన



గ్రంథాలను, భారతీయ జ్ఞానానికి మూలమైన, భారతదేశ జ్ఞానసంపదను ఎంతో శ్రద్ధతో విశ్వవిద్యాలయానికి అందించాలనే ఆలోచన మీకు కలగడం, వెంటనే వాటిని జాగ్రత్తగా తీసుకునివచ్చి సంస్కృత కళాశాలకు వితరణ చేయడం అత్యంత ప్రశంసనీయమని చెప్పారు. యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రైరీలో మాతృగ్రంథాలను అత్యంత జాగ్రత్తగా సంరక్షిస్తూ రీసెర్చ్ స్కాలర్స్ పరిశోధనలకు అందజేస్తామని తెలియజేశారు. ఈ మాతృకా గ్రంథాలను భద్రపరచడానికి ప్రతేక వింగ్ ను ఏర్పాటు చేశామన్నారు. ఇంకా ఎవరైన ఈ విధంగా మాతృకాగ్రంథాలను ఇవ్వవలసిన వాళ్లు తమను సంప్రదించాలని కోరారు. ప్రాచీన భారతీయ జ్ఞానాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతోనే విశ్వవిద్యాలయం పనిచేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా డా.ఆర్.వి.వి.గోపాలాచార్యులను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా.ఆర్.వి.వి.గోపాలాచార్యులు మాట్లాడుతూ ఈ మాతృకాగ్రంథాలను అత్యంత శ్రద్ధగా సంరక్షించి, వాటిని పరిశోధన నిమిత్తం సంరక్షణ నిమిత్తం విశ్వవిద్యాలయానికి ఇచ్చామని తెలిపారు.

## తురకానయ్య మృతదేహానికి రాజేష్ నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన తురకానయ్య మృతి చెందడంతో గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ నేత నూక తోటి రాజేష్ నివాళులర్పించారు. తురకానయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాజేష్ వేణుగోపాలపురం గ్రామానికి చేరుకుని తురకానయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబీకులను ఓదార్చారు.

## కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ యోజన, ఉజ్వల గ్యాస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి ఎంపీపీ హేమెంద్ర కుమార్ రెడ్డి అన్నారు. చంద్రగిరి



మండలం మిట్టపాళ్యం, నరిసింగాపురంలో గురువారం వీక్షిత భారత్ సంకల్ప యాత్ర సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈసమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉజ్వల కింద పేదలకు ఉచితంగా రాధకృష్ణయ్య ఇండియన్ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, చెంచురత్నం, రేవతి ప్రకాష్ రెడ్డి, ఎంపీడీఓ బాలాజీ నాయక్, ఈవోపీఆర్ డి శశిరేఖ, కార్యదర్శులు నాగమణి, నరసింహులు, రాధకృష్ణయ్య ఇండియన్ గ్యాస్ డిస్టిబూటర్ జానకిప్రసాద్ అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు సంఘీభావం

**- జనసేన ఇంఛార్జి కోట వినుత**

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదలైన తర్వాత మొదటి సారి తిరుమల



పర్యటనలో భాగంగా గురువారం రేణిగుంట విమానాశ్రయంకు విచ్చేశారు, వారిని మర్యాదపూర్వకంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురజాడ సాహిత్యం నేటికీ సజీవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గురజాడ అప్పారావు సాహిత్యం నేటికీ సజీవంగా నిలిచి ఉందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాధం నాయుడు పేర్కొన్నారు. గురువారం కళామందిరంలో గురజాడ అప్పారావు 106వ వర్ధంతి సందర్భంగా ఆయన చి త్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గురజాడ రాసిన దేశభక్తి గేయం ప్రపంచంలోని ఏదేశానికయినా జాతీయ గీతంగా వాడుకోతగినదని అన్నారు. కన్యాశుల్క నాటకంలోని పాత్రలు150 సంవత్సరాల తర్వాత కూడా మనముందు కదలాడుతున్నాయంటే ఆయన క్రాంతదర్శనానికి నిదర్శనమన్నారు. కన్యకలో చెప్పిన విషయాలు నేటికీ బాలికలపై జరుగుతున్న అక్కత్యాలను గుర్తుకు తెస్తున్నాయన్నారు. వ్యవహారిక భాషకు ఆయన గిడుగుతో పాటు చేసిన సేవలు నిరుపమాన మన్నారు.ఈ కార్యక్రమంలో గురుమూర్తి. శివశంకర్, సుదర్శనారిపుష్ప పాల్గోన్నారు.

## అయిదు క్లైములకు మించి ఫారం -7 ను దాఖలు చేయరాదు

**రెవిన్యూ డివిజినల్ అధికారి మనోజ్ రెడ్డి**

**పలమనేరు మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితా నందు ఓటర్ల పేర్లు తొలగించుటకు ఏవ్యక్తి అయినా అయిదు క్లైములకు మించి ఫారం-7 లను దాఖలు చేయరాదని, తప్పుడు క్లైములు దాఖలు చేసిన వారిపై ప్రజల ప్రాతినిధ్య చట్టము -1951 (ఆర్ పి యాక్టు - 1951) మేరకు తగు చర్యలు తీసుకోబడునని పలమనేరు రెవిన్యూ డివిజినల్ అధికారి మరియు ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మనోజ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు

## శ్రీ కనకదాసు ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- కనకదాసు జయంతి కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** శ్రీ దాస శ్రేష్ట కనకదాసు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కనకదాస 536వ జయంతి వేడుకలను గురువారం ఆ



పార్టీ బీసీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కనకదాసు చిత్రపటానికి పూజలు చేసి ఆయన సేవలను కొనియాడారు. భగవంత స్వరూపమైన కనకదాసు ఒక కులానికే పరిమితం కాదని ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, నాగభూషణం, సోమశేఖర్ గౌడ్, బత్తి గౌడు, వసరాయ గౌడ్ ,చంద్రప్ప గౌడ్,చలపతి గౌడ్, గోపాల్ గౌడ్ మరియు పట్టణ నాయకులు బ్రహ్మయ్య, కుట్టి, గిరి, ఖాజా, శ్రీధర్, శ్రీనివాసులు, ఈశ్వర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు వేసి డ్రైనేజీలు మరిచారు

**బుచ్చి నాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు పంచాయతీలలో ప్రస్తుతం గత ప్రభుత్వాల కాలంలో గ్రామాలను తీర్చిదిద్దుతున్నామని ప్రగల్బాలు చెబుతున్న ప్రభుత్వాలు కేవలం సిసి రోడ్లు నిర్మించి చేతులు దులుపుకున్నారు. వాటికి



సంబంధించిన డ్రైనేజీ కాలువల నిర్మాణాన్ని గాలికొదిలేయడంతో సిసి రోడ్లు కాస్త చెరువులను తలపిస్తున్నాయి. ఆయా ప్రాంతాలలో కేవలం సిసి రోడ్లు మాత్రమే ఉండడంతో డ్రైనేజీ కాలువలు లేకపోవడం ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న మురికి నీరు రోడ్ల మీదే నిలిచిపోయి వాహన నడక దారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా గత పది రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మురుగునీరు రోడ్లలోనే ఉండడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో వర్షపు నీరు సీసీ రోడ్లమీదనే ఉంటూ నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారాయి. వర్షపు నీరు తాగునీటి పైపులైన్లలో చేరి ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నారని వాపోతున్నారు. ప్రచారాలకు శిలాఫలకాలకు పరిమితమైన ప్రభుత్వాలు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా విస్మరించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీటికి సంబంధించి ప్రజా ప్రతినిధులు అధికారులు కూడా పట్టించుకోకపోవడం దారుణంగా మారింది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీ లను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

## ప్రతి కుటుంబం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- జడ్పీ సీ.ఈ.ఓ ప్రభాకర్ రెడ్డి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందిస్తున్న, ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని జడ్పీసీఈఓ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తాటిమాకులపల్లి, గుంటిపల్లె పంచాయతీలలో ఆయన పర్యటిస్తూ మా సంకల్పం వికసిత భారతం కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అందిస్తున్న ఆయుష్మాన్ భారత్, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ పథకం కింద అర్హులైన వారికి ఉచితంగానే రూ.5 లక్షల వరకు ప్రయోజనం లభిస్తోంది. ఆయుష్మాన్ భారత్ అనేది హెల్త్ స్కీమ్. 2018 ఏప్రిల్ 1 నుంచి ఈ స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జి దొరస్వామి యాదవ్, ఎంపీడీవో నీలకంటేశ్వర రెడ్డి, మండల వైద్యాధికారి హర్షవర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిజేయం ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం గురువారం తిరుపతికి విచ్చేశారు. ఇందులో భాగంగా తెదేపా అధినేత చంద్ర బాబుకు ఘన స్వాగతం పలకడంలో భాగంగా జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు నియోజకవర్గం నుంచి వంద వాహనాలలో ర్యాలీగా వెళ్లి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుడిపాల మండల పార్టీ అధ్యక్షులు సుబ్బానాయుడు, చంద్రమోహన్, హేమాద్రి నాయుడు,మురళి, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్యామరాజు పురం గ్రామంలో చీరల పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలంలోని కడపల్లి శ్యామరాజు పురం గ్రామంలో ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ సతీమణి దుర్గకు గ్రామ వైయస్సార్ సిపి నాయకులు బుజ్జి సాదర స్వాగతం తెలిపారు.ఆమె ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్లలోని మహిళలకు పసుపు కుంకుమ, చీరను అందించారు, కుప్పం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తున్నారని రాబోవు ఎన్నికలలో నా భర్త భరత్ ను మీ యొక్క కుటుంబంలో ఒక సభ్యుడిగా భావించి మీ అందరి ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాసులు మండల పార్టీ కన్వీనర్ దండపాణి, ఎంపీటీసీ అర్ముగం,చలపతి మురుగేష్ పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ సిఎం అయ్యాక విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించారు

**- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి**

**పలమనేరు, మేజర్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ పూర్తిగా బ్రష్ పొట్టి పోయిందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పలమనేరు



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను ఏ విధంగా బ్రష్టు పట్టించారనే విషయంపై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించడమే లివిద్యార్థి మేలుకో... భవిష్యత్ కాపాడుకో.. కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తెలుగునాడు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బ్రష్టు పట్టించారనడానికి రాష్ట్రంలో సుమారు 120 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అనేక కారణాలు చెప్పి సుమారు 42 లక్షల మంది విద్యార్థులకు అమ్మఒడి దూరం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు త్యాగరాజు టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మురళి పలమనేరు టౌన్ అధ్యక్షులు నదీమ్ ఉపాధ్యక్షులు మోహన్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సురేష్ గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగము ఏర్పాటుచేసిన"ఓటు హక్కు – పౌరుని బాధ్యత" అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ భవాని మాట్లాడుతూ ఓటరుగా నమోదు కావడం ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలియజేశారు. ఓటరుగా నమోదు కావడానికి ఓటరుహెల్ప్ లైన్ యాప్, వెబ్సైటు ద్వార చాలా సులభముగా నమోదు చేసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు రవి, ఎంఈఓలు విజయ్ కుమార్ మరియు మనోజ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వరల్డ్ కంప్యూటర్ సెక్యూరిటీ డే



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్వేటినగరం నందు కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి పి. లావణ్య ఆధ్వర్యంలో వరల్డ్ కంప్యూటర్ సెక్యూరిటీ డే అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయాలు రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సాంకేతిక ఉపకరణాల వినియోగం అనివార్యం అని కానీ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ సిఎన్ లత మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించడంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాలకు సంబంధించిన తమ స్వానుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి అధ్యాపకులు ఎస్ కార్తీక్, వ్యాయామ విద్య అధ్యాపకులు ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో రాబోయేది టిడిపి -జనసేన ప్రభుత్వమే

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు మండలంలో "బాబు ష్యూరిటీ – మన భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగ గురువారం పుంగనూరు మండలం నేతిగుట్ల పల్లి పంచాయితి, ఎర్రగుంట్లపల్లిలో టిడిపి జనసేన నాయకులు పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడడం జరిగింది. ఈ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకుని రాబోయే టిడిపి–జనసేన ప్రభుత్వంలో తెలుగుదేశం– జనసేన పార్టీలు ఆమలు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పగడాల రమణ, పుంగనూరు మండల అధ్యక్షుడు విరుపాక్షి, టీడీపి నాయకులు మాధవ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు నరేష్ రాయల్, జిల్లా పోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, నాయకులు కోలాట వెంకట రమణ, శమిపతి,అంజి రెడ్డి, గంగాధర్, మాజీ సర్పంచ్ రమణ , మురళి రాయల్,బాలాజీ నాయక్ , టి గంగాధర్, ధర్మ తేజలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణానికి సకల శుభాలు చేకూరేలా

# తెట్టు రాళ్లు పున: ప్రతిష్ట



- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో ఏడు గంగల జాతరను పురస్కరించుకుని పట్టణం సరిహద్దు తెలియచేసే తెట్టు రాళ్లు పెండ్లి మండపం పొన్నాలమ్మ, బాబు అగ్రహారం అంకమ్మ తెట్టు రాళ్లు పున ప్రతిష్ట కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. రెండు ప్రాంతాల్లో తెట్టు రాళ్ల ను పున ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు వాణి పాల్గొన్నారు. తెట్టు రాళ్లు పునః ప్రతిష్టతో గ్రామానికి సకల శుభాలు చేకూర్తాయని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మలు జాతర డిసెంబర్ 5,6 తేదీలల్లో నిర్వహించనున్నారు. శ్రీకాళహస్తి పట్టణ సరిహద్దులు తెలియజేసే గంగ తెట్టు రాళ్లు కొన్ని కాల క్రమేనా శిధిలం కాగా వాటిని పున ప్రతిష్టించే కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏడు గంగమ్మలు కమిటీ చేపట్టింది. పట్టణంలో కోర్టు సమీపంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, సరిహద్దు రాయి, అలాగే విజ్ఞానగిరి కుమారస్వామి తిప్ప వద్ద సరిహద్దు బాబు అగ్రహారం అంకమ్మ తెట్టు రాయి పున ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత ఏడు గంగమ్మ ఆలయంలో తెట్టు రాళ్లు కు విశేష పూజా కార్యక్రమాలు ను సాంప్రదాయం పద్ధతిలో శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. అనంతరం తెట్టు సరిహద్దురాలు పునప్రతిష్ట కార్యక్రమాన్ని తొలత కోర్టు వద్ద పెండ్లి మండపం పొన్నాలమ్మ, శాస్త్రయుక్తంగా నిర్వహించారు. తదుపరి కుమారు స్వామి తిప్ప విజ్ఞానగిరి వద్ద తెట్టు రాయి బాబు అగ్రహారం అంకమ్మ పునప్రతిష్ట కార్యక్రమాన్ని సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో ఏడు గంగలకు జాతర కమిటీ సభ్యులు అంజూరు బాల సుబ్రమణ్యం , పొలస్వామి స్వర్ణ మూర్తి, షన్ముగం, శేఖర్,గణేష్, జగదీష్, కార్తికేయన్, సత్య, కొల్లూరు హరినాథ్ నాయుడు, జలగం కిషోర్, గరికిపాటి చంద్ర, జలగం బాబు,ఆనంద్, రాజేంద్ర,శంకర్, నాదముని, మధు,ప్రకాష్, మచ్చ విజయ్ కుమార్, గిరి ప్రసాద్ గౌడ్, కిరణ్,బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా జరిగిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు ఎమ్మార్వో ఆఫీసులో గురువారం జరిగిన ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సమావేశములో సమస్యల పరిష్కారం కోసం అధికారులను నిలదీసిన మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఆర్ అశోక్ మాట్లాడుతూ, తోపుమఠం స్మశాన వాటికను అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడ మొత్తం గుంతల మయంల ఉందని, అలాగే కట్ట కింద పాళ్యం లో మూడు రోజుల క్రితం దళితుల పైన దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని, మంగళం కాలనీలో గత ఏడాది చనిపోయిన దళిత యువకుడు శ్రీనాథ్ కేసు దర్యాప్తు నిర్లక్ష్యం జరుగుతుందని ఆయన మండి పడ్డారు. ఈ కార్యక్రమములో నాయకులు రాజ,శంకరప్ప, కృష్ణ, భాస్కర్, ఎమ్మార్పీఎస్ నరసింహులు, రమణ ఎమ్మార్వో, ఎంపీడీవో, ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

## తహసిల్దారును అభినందిస్తున్న డీసీసీ అధ్యక్షుడు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన జయంత్ కుమార్ ను గురువారం డిసిసి అధ్యక్షుడు పోటు గారి భాస్కర్ కలిసి అభినందించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రైతులు రెవెన్యూ సమస్యలతో పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగడం పరిపాటైపోయిందని, తద్వారా గ్రామాల్లో శాంతి భద్రతలకు ఆటంకాలు కలుగుతున్నట్లు చెప్పారు. దళారులను నమ్మి రైతులు మోసపోతున్నారని, అటువంటి వారిని గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దారును కోరారు.



తహసిల్దారును అభినందిస్తున్న డీసీసీ అధ్యక్షుడు

## ఓటర్ లిస్ట్ జాబితాపై దృష్టి సారించండి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఓటర్ నమోదు అధికారి హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ఓటర్ లిస్ట్ తుది జాబితాపై పూర్తి దృష్టి సారించి, ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటిస్తూ ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలుతో ఓటర్ లిస్ట్ చేపట్టాలని నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలో నియమించిన ఓటింగ్ నమోదు అదనపు అదికారులు, సిబ్బంది, సూపర్ వైజర్లు, బూత్ లెవల్ ఆఫిసర్స్‌ను ఉద్దేశించి కమిషనర్ హరిత మాట్లాడుతూ కొత్త ఓటర్లుగా నమోదుతో పాటు, మృతి చెందిన వారి ఓట్లను తొలగించడంలో పూర్తి బాధ్యతతో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పని చేయాలన్నారు. ఫారమ్ 7 విషయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి, తగిన ఆధారాలతో జాబితా రూపొందించాలన్నారు. ఒకే డోర్ నంబర్లో పదికి పైగా ఓటర్లు నమోదు వుంటె, బిఎల్వోలు క్షుణ్ణంగా పరిశీలించి రెఫర్ చేయాలన్నారు. ఓటర్ల లిస్టులో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల పిర్యాధులను పరిగణలోకి తీసుకొని పూర్తిస్థాయిలో చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అదనపు అధికారి, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఆర్వోలు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డిటి జీవన్, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

# జగనన్న ఇళ్ళు సకాలంలో పూర్తి చేయండి : కమిషనర్ హరిత



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** అర్బన్ పరిధిలోని లబ్ధిదారులకు జగనన్న ఇళ్ళు సకాలంలో నిర్మాణాలు చేపట్టి నిర్ణయించిన మేరకు పూర్తి చేసేలా అధికారులు పనులు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. జగనన్న కాలనీ నిర్మాణ పనులపై హౌసింగ్ అధికారులతో కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలోని అర్హులైన ప్రజలకి చిందేపల్లి, సూరప్పకశం, ఎం.కొత్తపల్లి, జీ పాళెం, కల్లూరు, టిసి అగ్రహారం లే అవట్లలో నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసి, అనుకున్న మేరకు జనవరి నెలాఖారు కంతా పూర్తి చేయాలని, ఫిబ్రవరిలో లబ్ధిదారులకు అందజేసేలా గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ఇటుకల కొరత రాకుండా ఇటుకలు తయారు చేసే వారితో ముందే అగ్రిమెంట్ చేసుకోవాలని, అదేవిధంగా సిమెంట్, ఇసుక కొరత రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని లే అవుట్లలో నీరు, కరెంట్ అందుబాటలో వున్నాయని, ఎక్కడైన వాటిపై సమస్యలు వుంటె, తక్షణమే మరమ్మత్తులు చేయించి సిద్దంగా వుంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ఇంటి నిర్మాణ కంట్రాక్టర్లతో పనులు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఓ.ఎస్.డి రామచంద్రా రెడ్డి, పి.డి వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టికి సత్యవేడు నియోజకవర్గ సమస్యలు

### – కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే ఆదిమూలం



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ సమస్యలను జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి దృష్టికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరారు. గురువారం తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఈ మేరకు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఇందులో ప్రధానంగా వర్షానికి దెబ్బతిన్న రోడ్లను బాగు చేయడానికి నిధులు కేటాయించాలన్నారు. పిచ్చాటూరు మండలంలోని ఎస్ ఎస్ బి పేట గ్రామం వద్ద ఉన్న భూములలో అదే గ్రామంలోని అర్హులైన పేద ప్రజలకు పంపిణీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. పిచ్చాటూరు మండలం వేలూరు హరిజనవాడలోని మేత బీడు, గ్రామ కంఠంగా ఉన్న భూమిని అర్హులైన దళితులకు పంచి పెట్టాలని ఆయన కోరారు. వరదయ్యపాలెంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మందికి చెందిన ఇంటి పట్టాల భూ సమస్యను పరిష్కరించి,, అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. సత్యవేడు నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులను తక్షణం భర్తీ చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

## వైద్య పరికరాలకు రూ1.51 కోట్ల విరాళం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రికి బెంగళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ రూ.1.51 కోట్ల విలువైన వైద్యపరికరాలు కొనుగోలుకు విరాళం అందించారు. ఈ మేరకు గురువారం టీటీడీ పరిపాలన భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డి సమక్షంలో ఆ సంస్థ ప్రతినిధులు, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డితో ఎంఓయు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ సిఎండి సిబి.అనంతకృష్ణన్ మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయ అద్భుతమైన సేవలు అందిస్తోందని, ఎంతో మంది పేదలు మెరుగైన గుండె వైద్యసేవలు పొందుతున్నారని కొనియాడారు. ఈ ఆసుపత్రికి అవసరమైన మూడు ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా వర్క్ స్టేషన్ వెంటిలేటర్స్ విత్ మానిటర్స్ కొనుగోలుకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విరాళం అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఈవో సదా భార్గవి, సీవీఎస్వో నరసింహ కిషోర్, సంస్థ హెచ్‌ఆర్ డైరెక్టర్ ఎబి.ప్రధాన్, సీనియర్ మేనేజర్ సౌమెన్ చౌదరి, ఎఫ్ఏసిఏవో బాలాజి, అదనపు ఎఫ్ఏసిఏవో రవిప్రసాద్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలపై వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవ్ : తహసీల్దార్

**గంగవరం మేజర్ న్యూస్ :**

ఎస్సీ ,ఎస్టీలపై ఇతర కులాల వారు వివక్ష చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ అమర్నాథ్ పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం తెట్టుమిట్ట దళితవాడలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అమర్నాథ్ మాట్లాడుతూ ఎవరైనా ఇతర కులాలవారు ఎస్సీ ఎస్టీలను చిన్న చూపుతో అవమానపరిచి, కుల వివక్ష చూపిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి చట్టం సిద్ధంగా ఉందని, అలాంటి వాతావరణం వచ్చినప్పుడు బాధితులు అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న అనేక రకమైన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ, వీఆర్వో, మానిటరింగ్ కమిటీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి 8 ఏళ్ల జైలు శిక్ష

### చాకచక్యంగా ఆధారాలు సమర్పించిన తిరుచానూరు పోలీసులు

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి గురువారం చిత్తూరు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎన్.శాంతి ఎనిమిదేళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు మూడు వేల రూపాయల జరిమానాలను విధించారు. పోలీసు శాఖ తెలిపిన వివరాల మేరకు చంద్రగిరి సబ్ డివిజన్ తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎస్విపి కాలనీకి చెందిన ఏ.నాధముని తన కుమార్తె పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఓ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదు రావడంతో 2020 సంవత్సరంలో క్రైమ్ నెంబర్: 568/2020, 354ఏ, ఐపిసి 341, ఫోక్సో చట్టం 2012 లోని 7, 8 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు పూర్వా ఫలాలను పరిశీలించిన చిత్తూరు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎన్. శాంతి నాదముని దోషిగా పరిగణించి ఎనిమిదేళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు 3వేల రూపాయలు జరిమానా విధించాలని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తించిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదు అనడానికి ఇటువంటి తీర్పులు తార్కానమని పోలీసు వర్గాలు తెలిపాయి.

## ఆధునిక హంగులతో ఎన్వీఎస్ పెవిలియన్ కళ్యాణ మండపం ప్రారంభం

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** చిత్తూరు నగరం లోని స్థానిక మిట్టూరు నందు నూతనంగా నిర్మించిన ఎన్వీఎస్ కళ్యాణ మండపం పెవిలియన్ ప్రారంభమైంది ఈ మేరకు కళ్యాణ మండపం యజమాని, బిజెపి సీనియర్ నాయకులు,, మాజీ ఎమ్మెల్యే ఎంపీ వెంకటేశ్వరచౌదరి తన సతీమణితో కలిసి గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణమండపాన్ని ప్రారంభించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన పలువురు అర్చకులు రుత్వికులతో శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎన్వీఎస్ పెవిలియన్ యజమాని వెంకటేశ్వరచౌదరి మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండు రైల్వే స్టేషన్ కు అతి సమీపంలో చిత్తూరు నగర నడిబొడ్డులో అన్ని హంగులతో కళ్యాణ మండపాన్ని నిర్మించామని తెలిపారు. చిత్తూరు నగర ప్రజలకు సాధ్యమైంది తక్కువ ధరకు కళ్యాణ మండపం అద్దెకిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ క్రమంలో చిత్తూరు నగరానికి చెందిన పలువురు రాజకీయ ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగానూ, వ్యాపారస్తులు, బిజెపి నాయకులు జగదీశ్వరనాయుడు కొత్తూరుబాబు, బికే దామోదరరెడ్డి, భానుప్రసాద్ రెడ్డి, గాలి పుష్పలతతో పాటు టిడిపి నాయకులు జయప్రకాష్ నాయుడు, ఎన్పి వెంకట్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

**బంగారుపాలెం, మేజర్ న్యూస్ :**

బంగారుపాళ్యం మండల కేంద్రంలోని గుంతూరు సచివాలయంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు డా!ఎం.ఎస్.బాబు, మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా మన ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అందుకే మనం మళ్లీ ఒకసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేద్దామని అందరి ఆశీర్వాదముతో జగనన్నని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం అని కొనియాడారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పాలేరు రామచంద్రా రెడ్డి,జడ్పిటిసి సోమశేఖర్,స్థానిక నాయుడు భాష్యం లోకేష్,వైస్ సర్పంచ్ ఈశ్వర్ సచివాలయ కన్వీనర్లు విజయ్,వరప్రసాద్,భాష్యం శివప్రసాద్, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్, జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,కో ఆప్షన్ అన్ను, వెలుతూరు చేను సుబ్రమణ్యం జిల్లా యువత ఉపాధ్యక్షుడు మహేంద్ర,చాన్ భాషా,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజా, తుంబ కుప్పం యువ నాయకుడు,మంజునాథ్, సుబ్రమణ్యం రఘు,బొమ్మాయిపల్లె శేఖర్,సుధాకర్ రెడ్డి వెంకటేష్,ఎన్. బాబు,పి బాబు పురందర్ ,సురందర్ గౌడ్ కేశవ, గృహ సారధులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ మరియు సచివాలయ సెక్రటరీ శివ, సిబ్బంది, వాలంటీర్లు ,గ్రామస్తులు మండల వైఎస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు..

## నగరం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగనన్నే రావాలి : మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** మహానగరాలకు దీటుగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం మరింత అభివృద్ధి జరగాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని, అందుకు ప్రజలందరూ సహకరించాలని మేయర్ డాక్టర్ శిరీష కోరారు. జగనన్నే మళ్లీ ఆంధ్రప్రదేశ్ కు కావాలని కార్యక్రమాన్ని గురువారం 27వ డివిజన్ లోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయ సమీపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ డాక్టర్ శిరీష ముఖ్య అతిథిగా హాజరై నాలుగున్నర ఏళ్ల పాలనలో జగనన్న అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ జగనన్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచారని, మనమంతా మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి ని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, తులసి యాదవ్, భరణి యాదవ్, చింతా రమేష్, మద్దాలి శేఖర్, మునిశేఖర్, గోపాల్ రెడ్డి, గీతా యాదవ్, అరుణ్ యాదవ్, వెంకటముని, హేమ పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులతో పొలం బడి శిక్షణ కార్యక్రమం

**శాంతిపురం మేజర్ న్యూస్ :** రాగి పంట సాగుపై మేలైన యాజమాన్య పద్ధతులతో పొలంబడి కార్యక్రమం ద్వారా సి బండపల్లి,64 పెద్దూరు,చిన్నూరు గ్రామాలలో రాష్ట్రస్థాయి సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ అధికారి పి వెంకటరావు శాంతిపురం మండలంలో అమలవుతున్న రాగి పొలంబడి పొలాలను, నాణ్యత ప్రమాణాలు, రైతులు అవలంబిస్తున్న వ్యక్తిగత వన్యమృగ సంరక్షణ రైతులు ఆపద విధి విధానాలు పర్యావరణ పరిరక్షణ రైతు కూలీల సంక్షేమ విధివిధానాలు అవలంబించి మేలైన యాజమాన్య పంటను పండించిన రాగి పరిశీలించి రాగి పంట నమూనాలు సేకరించి పరీక్ష నిమిత్తం పంపించామని మండల వ్యవసాయ అధికారి అపోజి తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అపోజి రైతు పొలాల్లో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో తనిఖీకి సహకరించి రాగి పంటను ఎగుమతికి అనుమతులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్ కుమార్ రాజా ఎఫ్ పి ఓ ప్రెసిడెంట్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ పి ఓ కన్సల్టెంట్ కోటేశ్వరరావు పలువురు రైతు భరోసా కేంద్రం సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ స్వరాజ్యం జగనన్నకే సాధ్యం

### - గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఆర్కేరోజా



**పుత్తూరు, మేజర్ న్యూస్:** పేదల సంక్షేమ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. గురువారం సాయంత్రం పుత్తూరు మున్సిపాలిటీ నందిమంగళం సచివాయల పరిధిలోని 12వ వార్డు చిన్నప్ప నాయుడు కండ్రిక, కోనప్ప గుంట గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లిన ఆమె నివాసితులను ఆప్యాయంగా పలకరించారు. వారికి ప్రభుత్వం చేకూర్చే సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని క్షుణ్ణంగా వివరించారు. పథకాలు ఎలాంటి లోటుపాట్లు లేక అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చిన కొన్ని సమస్యలను ఆమె అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు ఆర్థికంగా లబ్ది చేకూర్చాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఎలాంటి సిఫారసు లేకుండా పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వ హాయాంలో కేవలం టీడీపీ కార్యకర్తలు, నాయకులు చెప్పిన వాళ్లకే పథకాలు మంజూరు అయ్యేవని ఇప్పుడు ఆ పరిస్థితిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపుమాపారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వైస్ చైర్మన్ లు కౌన్సిలర్లు అధికారులు కోసం సభ్యులు స్టేట్ డైరెక్టర్లు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార పొట్లాలు పంపిణీ

**- జాతీయ వినియోగ హక్కుల కార్యదర్శి కే భరత రెడ్డి**



**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తన దాతృత్వం చాటుకున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా తూర్పు మండలాల్లో ఎడతెరిపి లేని వర్షం కురుస్తుండటంతో జనజీవనం స్తంభించి పోయింది. ఇది గమనించిన కలవగుంట భరత్ రెడ్డి గురువారం తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ పరిధిలో గల గణపతి గిరిజన కాలనీలో సుమారు 55 కుటుంబాల గిరిజనులకు అల్పాహారం నీ సీనియర్ పాత్రికేయులు వీసీ వెంకటయ్య, నాయకుడు రాపూరు సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా పంపిణీ చేసి పేదల ఆకలి తీర్చారు. దీంతో ఆ కాలనీ గిరిజనులు కలవగుంట భరత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భరత్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లబ్ధితో ప్రతి ఇంట ఆనందం

**గడపగడపలో ఆత్మీయ పలకరింపుకు నీరా'జనం'**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

"ప్రతి ఇంటా ఎనలేని అభిమానం.. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల గుండెల్లో నిండుకున్న సంతోషం.. పల్లె ప్రగతితో పెరుగుతున్న జనాదరణ.. పార్టీ శ్రేణుల సత్కారాలు.. సన్మానాలు.. అన్నింటికీ మించి గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీకి మహిళలు ఎదురేగి కర్పూర హారతులతో ఘన స్వాగతం పలుకుతూ ఆత్మీయత చాటుతున్నారు. పుదిపట్ల పంచాయతీలో గురువారం రెండవ రోజు గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీ ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ స్థానిక సమస్యలపై ఆరా తీస్తూ ప్రతి గడపకు వెళుతున్న చెవిరెడ్డి లక్ష్మీకి అపూర్వ ఆదరణ లభించింది. వృద్ధులు, చంటి బిడ్డలను ఆప్యాయంగా పలుకరించిన చెవిరెడ్డి లక్ష్మీ వారి ఆరోగ్య పరిస్థితులను అడగి తెలుసుకున్నారు. గత ఎన్నికల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించారని, ఆ నాటి నుంచి నేటి వరకు జనం కోసం తపిస్తూ పల్లె ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారని, జగనన్న ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తుంటే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తురని చెప్పారు. ఇప్పటి వరకు జరిగిన సంక్షేమం, అభివృద్ధి పనులు యదావిధిగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## రెండవ పట్టణ సీఐగా ఉలసయ్య బాధ్యతలు స్వీకరణ

**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్**



చిత్తూరు నగర టూ టౌన్ నూతన సీఐగా ఉలసయ్య గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ 1996 బ్యాచ్లో విధుల్లోకి చేరారని, 14 ఏళ్లు కర్నూలులో ఎస్సైగా పనిచేసే, కడపలో సిఐగా విధులు నిర్వహించామన్నారు. ప్రస్తుతం వాయల్పాడులో సీఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై చిత్తూరు టూ టౌన్ సిఐ గా బాధ్యతలు స్వీకరించామన్నారు. నగరంలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

# తిరుపతిలో రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్టేనా...?

**తిరుపతి, మేజర్ న్యూస్**



తిరుపతి తిరుపతి నగరంలో ఏదో కొన్ని ప్రదేశాలలో నాలుగు రోడ్లు వేసినట్టు మాత్రాన తిరుపతి అభివృద్ధి జరిగినట్టైనా అని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు వైఎస్ఆర్సిపి నాయకులను సూటిగా ప్రశ్నించారు. తిరుపతి ప్రజలకు ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన వైఎస్ఆర్ సీపీ నాయకు లు సమాధానం చెప్పాలని కోరారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియా సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ నాయుడు మాట్లాడుతూ తిరుపతిలోని బస్టాండ్ వద్ద గల శ్రీనివాసం ఎదురుగా ఉన్న రోడ్డులో తవ్వేసి అర్ధాంతరంగా ఎందుకు పనులు ఆపేశారని ఆయన ప్రశ్నించారు. ఒకటిన్నర సంవత్సరం కాలము పూర్తిగా వస్తున్న డిప్యూటీ మేయర్ ఎందుకు ఈ విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆయన నిలదీశారు. సోషల్ మీడియాలోనూ వైఎస్ఆర్సిపి నాయకులు ప్రెస్ క్లబ్ మీడియా సమావేశాల్లోనూ తిరుపతిని దేశ స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి మేము అభివృద్ధి చేశామని చంకలు గుద్దుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి జరిగినాట్టేనా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో తెలియజేయగలరు అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో తిరుపతిలో అభివృద్ధి జరిగిందని, అప్పట్లోనే ప్రజలు నీటి ఎద్దడిని తట్టుకునేందుకు ప్రతి ఇంటికి కొళాయిలు అమర్చేందుకు 12 ఓవర్ హెడ్ నీటి ట్యాంకుల నిర్మాణం 90 శాతం పూర్తి చేసామని . తెలిపారు.. అయితే ఆ ట్యాంకులు నిర్మాణం వైఎస్ఆర్సిపి నాలుగన్న ఏళ్ల కాలంలో ఎందుకు పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు. తిరుపతి నగరంలో తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో సిమెంట్ రోడ్లు వేసిన ఘనత తమ పార్టీ కే దక్కిందన్నారు. ఇంకా వైద్యరంగంలో సిమ్స్, బర్డ్ క్యాన్సర్ ఆస్పత్రి తమ కాలంలోని వచ్చిందని తెలిపారు. తిరుపతినే గాక జిల్లా మొత్తం చదువుకున్న విద్యావంతులకు ఉద్యోగ కల్పన చేసింది తెలుగుదేశం పార్టీనే అని ఆయన తెలిపారు. టిటిడి చైర్మన్ గా పదవి స్వీకారం చేసిన భూమన కరుణాకర్ రెడ్డి టిటిడి ఉద్యోగస్తులకు ఇళ్ల స్థలాలు, అలాగే శానిటరీ వర్కర్ళ్కు జీతాలు పెంచడంలో తీసుకునే నిర్ణయాలు కృషి అభినందనీయమని, అందుకు తెలుగుదేశం పార్టీ హర్షించిందన్నారు. అయితే టీటీడీ నిధులలో కొంత భాగము తిరుపతి అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించారని వెచ్చించారని దీనిపై కొందరు వైఎస్ఆర్సిపి నాయకులు కమిషన్ కి డిమాండ్ చేసినారని మీడియా పత్రికలలో వార్తలు రావడంతోకొందరు అసాంఘిక చక్తులు దినపత్రికలను తగలబెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విలేకరి సమావేశంలో రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**అప్రమత్తంగా ఉండాలన్న తాహసిల్దార్**

**బుచ్చి నాయుడు కండ్రిగ మేజర్ న్యూస్ :**



బంగాళాఖాతంలో ఏర్పడినటువంటి అల్పపీడనం వలన మండలంలో కురుస్తున్నటువంటి భారీ వర్షాలపై తాహసిల్దార్ భార్గవి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగింది. వీఆర్వో వీఆర్ఏ, ఆర్ఐ లు మండల కార్యాలయంలో అందుబాటులో ఉండేటటువంటి విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. పలు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది శిథిలావస్థలో ఉన్న భవనాల్లో గాని పూరి గుడిసెల్లో గాని ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పుడు ఆస్తి ప్రాణ నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ కి తెలియజేయవలసిన ఫోన్ నెంబర్లు 9491077047,7989196646 పై నంబర్లకు తెలియజేయడం వల్ల సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని తాహసిల్దార్ భార్గవి తెలిపారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**- యువకునికి తీవ్ర గాయాలు**

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:**



రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం పెద్దపంజాణి మండలంలోని బట్టందొడ్డి పంచాయతీ పరిధిలోని కొత్తూరు సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బట్టందొడ్డి గ్రామపంచాయతీ కురప్పల్లి గ్రామానికి వాలంటరీగా పని చేస్తున్న కిరణ్ కుమార్ పెద్దపంజాణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి తన ద్విచక్ర వాహనంలో వచ్చి స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా,కరసనపల్లి గ్రామానికి చెందిన గణేష్ రెడ్డి తన ద్విచక్ర వాహనంలో శ్రీరామపురం గ్రామానికి వస్తుండగా కొత్తూరు సమీపంలో గల కోళ్ల ఫారాలు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వాలంటీర్ కిరణ్ కుమార్ తలకు తీవ్రగాయాలు కావడంతో పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం వేలూరు సిఎంసి ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గాయపడిన గణేష్ రెడ్డి పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## ముగ్గురు గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

**3 కేజీల గంజాయి స్వాధీనం : సెబ్ రూరల్ సీఐ కెవిఎస్ ఫణీంద్ర**



**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా గంజాయిని తరలించి సొమ్ము చేసుకుంటున్న ముగ్గురు గంజాయి స్మగ్లర్లను సెబ్ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి మూడు కేజీలు గంజాయి రెండు సెల్ ఫోన్లు తిరుపతి రూరల్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, అడిషనల్ సూపర్డెంట్ సెబ్ రాజేంద్ర ఆదేశాల మేరకు గురువారం పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి తూకివాకం కాలనీకి వెళ్లే మార్గంలో సెబ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో ముగ్గురు గంజాయి స్మగ్లర్లు పట్టుబడ్డారు, వారి వద్ద మూడు కిలోలు గంజాయిని గుర్తించారు. పట్టుబడిన స్మగ్లర్లు తిరుపతి జిల్లా కేశవరాజపురం అగ్రహారం అల్లమడుగు కు చెందిన ఎం ఆర్య, నాయుడుపేట కు చెందిన ఆరవ ప్రవీణ్ కుమార్, తిమ్మనాయుడు పాల్యం అంబేద్కర్ కాలనీకి చెందిన పి బాలు, బొమ్మల కోటర్స్ కు చెందిన వి శ్రీనివాసన్, ఒరిస్సా కి చెందిన కార్తీక్ పోలీసులు గుర్తించారు. వీరి నుంచి మూడు కిలోలు గంజాయి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో తిరుపతి రూరల్ సీఐ కెవిఎస్ ఫణీంద్ర తెలిపారు. వీరిపై కేసులు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ముఠా అరెస్టులో ఎస్సై భాస్కర్, పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఆర్ఆర్ సమర్పించిన డిస్కంలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని విద్యుత్ ప్రసార పంపిణీ సంస్థలు గురువారం గుంటూరు లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి (ఏపీఈఆర్సీ)కి 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఎఆర్ఆర్), బహుళ వార్షిక కాల వ్యవధి 2024 నుంచి 2029 నియంత్రణ కాలానికి సంబంధించి నెట్వర్క్ ఆదాయ అవసరాల నివేదికలను సమర్పించడం జరిగింది. నెట్వర్క్ ఆదాయ అవసరాల నివేదిక ట్రాన్స్కో కూడా సమర్పించింది. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి, సభ్యులు ఠాకూర్ రామసింగ్ కు ఇంధన శాఖ కార్యదర్శి కె విజయానంద్ సమక్షంలో ట్రాన్స్కో జెఎండి కెవిఎన్ చక్రధర్ బాబు ఐఏఎస్, దక్షిణ, తూర్పు, మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్, ఎపిసీపీడీసీఎల్)ల సీఎండీలు కే. సంతోష రావు, పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్, జె పద్మాజనార్ధనరెడ్డిలు సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ఏఆర్ఆర్) నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.